GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 22-04-2026

## చెన్నూర్ ను అన్ని రంగాల్లో

# అభివృద్ధి చేస్తా

**ప్రజా పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు: మంత్రి వివేక్ వెంకటస్వామి**

అంగన్వాడీలకు మొబైల్ ఫోన్లు, లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ
యువతకు విదేశాల్లో ఉపాధి.. 'టామ్ కామ్' తో సర్కార్ ఒప్పందం
అభివృద్ధి చెయ్యకే ఓటమి... సుమన్ పై వివేక్ ఘాటు వ్యాఖ్యలు

02



చెన్నూర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్)

చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. మంగళవారం చెన్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్‌ఫోన్లను అంగన్‌వాడీ టీచర్లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సాంకేతికతను వినియోగించుకుని విధుల్లో పారదర్శకత పెంచాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## పేదింటి విద్యార్థులకు చేయూతనందిస్తా....

# బడిని గుడితో సమానంగా చూస్తా

**18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,151 మంది విద్యార్థులకు 2450000 పారితోషకం అందజేత.**

- విద్యార్థులు భవిష్యత్తులో పది మందికి సహాయం చేసే దిశగా ఎదగాలి...
- ప్రభుత్వ బడులలో  చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే...
- ప్రభుత్వం విద్య, వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుంది....
- ప్రభుత్వ కళాశాల,పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు...
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది......
- కె.ఎస్.ఎఫ్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

07






# గత పాలకులు నీటిపారుదల వ్యవస్థను నిర్వీర్యం చేశారు

- పాలకుడే ఇంజనీరుగా మారడంతో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయి...
- రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలి..
- ప్రాజెక్టుల పనులపై టీజీ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

02

# గత పాలకులు నీటిపారుదల వ్యవస్థను నిర్వీర్యం చేశారు



**చౌటుప్పల్,ఏప్రిల్ 21,క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల వనరులు వాటి ఉపయోగం బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు నూతన ఆయకట్టు ఏర్పాటు, శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ఏదుల సొరంగ మార్గ పనులు, అప్రోచ్ కెనాల్స్, వాటికి సంబంధించిన భూసేకరణ పనులకు సంబంధించిన విషయాలపై మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు, నీటిపారుదల శాఖ అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ప్రాంతంగా ఉన్న మునుగోడు నియోజకవర్గంలో నీటిపారుదల వ్యవస్థ శాస్త్రీయంగా నిర్మాణం జరగలేదన్నారు.10 సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు, శివన్న గూడెం రిజర్వాయర్ పనులు ఇంకా పూర్తి కాలేదని, దానికంటే ముందు లక్ష కోట్ల రూపాయలతో ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయి కూలిపోవడం కూడా జరిగిందన్నారు.నీళ్లు ఇచ్చే సోర్స్ లేకుండానే, భూ సేకరణ జరగకుండానే శివన్న గూడెం రిజర్వాయర్కు టెండర్లు ఎస్టిమేషన్ వేయడం, టెండర్లు పిలవడం, కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టడం చకచకా జరిగాయని ఏ ప్రాజెక్టు కైనా 75% నుండి 80% వరకు భూసేకరణ పనులు పూర్తయిన తర్వాతనే ఇవన్నీ జరగాల్సి ఉండగా కేవలం కాంట్రాక్టర్ల కోసం,పాలకుల కమిషన్ల కోసం అధిక వడ్డీకి 5000 కోట్ల రూపాయల అప్పు తీసుకొచ్చి ఇక్కడ నీటిపారుదల ప్రాజెక్టులకు మొదలుపెట్టారన్నారు. దశలవారీగా ప్రణాళిక బద్ధంగా ఖర్చు చేయాల్సిన ప్రాజెక్టును ప్రణాళికలు లేకుండా నిర్మించడం వల్ల అప్పులు అయ్యాయి తప్ప అవి ఉపయోగంలోకి రాలేదన్నారు.గత పాలనలో రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసి పాలకుడే ఇంజనీరుగా మారి ప్రాజెక్టులు కట్టడం వల్ల లక్షల కోట్ల రూపాయల అప్పులు అయ్యాయన్నారు.2014 లోనే 90 శాతం పూర్తయిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో నీటిపారుదల ఇంజనీరింగ్ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.. ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు నుండి మునుగోడు మండలంలోని కిష్టాపురం వరకు ప్రధాన ఎడమ కాలువను విస్తరించడానికి భూ సేకరణ పనులను, కాలువల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపతకన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.శివన్న గూడెం రిజర్వాయర్ లోకి నీటిని తరలించే ప్రధాన సోర్సు ఏదుల నుండి టన్నేల్ పనులను అప్రోచ్ కెనాల్స్ వాటి భూ సేకరణను మొదటి ప్రాధాన్యత పనులుగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఉదయ సముద్రం బ్రాహ్మణవెల్ల ప్రాజెక్టు ద్వారా మునుగోడు మండలంలోని గ్రామాలకు సాగునీటి కల్పన తోపాటు, గూడెం రిజర్వాయర్లోకి నీటిని తీసుకొచ్చే మార్గాలను శివన్నగూడెం రిజర్వాయర్ నుండి వివిధ మండలాలకు వెళ్లే అప్రోచ్ కెనాల్స్ ను వాటి భూ సేకరణ పనుల విషయంలో నిధులకు సంబంధించి ప్రభుత్వంతో మాట్లాడి నేను తీసుకొస్తానని త్వరితగతిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులదని అన్నారు ఈ సమీక్ష సమావేశంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీరింగ్ ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,రాములు, మనోహర్, లక్ష్మణ్లు, డిఈలు ఏఈలు, మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మనవడు భీమ్ రావు అంబేద్కర్ తో ముంబై లో భేటీ అయిన కర్కనాగరాజు



**బాలానగర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, (ఎ.ఐ.ఎ వై.ఎస్), కార్మిక నాయకుడు కర్కనాగరాజు ఉద్యమ యాత్రలో భాగంగా ముంబాయి కి విచ్చేసిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘాల నాయకులతో కలిసి ముంబై దాదర్లో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్.బీ.ఆర్. అంబేద్కర్ రెండవ మనవడు బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు భీమ్ రావు అంబేద్కర్ ని అంబేద్కర్ భవన్లో ప్రబుద్ధ ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయానికి వెళ్ళి వారిని మర్యాదపూర్వకంగా కుటుంబసభ్యులతో కలిశారు. అనంతరం భీంరావు యశ్వంత్ అంబేద్కర్ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు తాను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పూలే, అంబేద్కర్ల ఉద్యమ కార్యక్రమల భావజాలాన్ని ఆయనకు వివరించారు. వారి మాటలకు భీంరావు స్పందించి, నాగరాజు ని సహృదయంతో అభినందించారు. వారి భుజాన్ని తట్టి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్రం లో చేస్తున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వీరికి తోడుగా ఈ ఇతిహాసిక భేటీలో స్థానిక భారతీయ సమాజ్ సేవా సమితి మాదిగ (రిజి) కార్యదర్శి కేదాస్ గురునాథ్ మహరాజ్, ఎం.టి.బి.ఎఫ్ నాయకులు ఎల్లి రఘునాథ్ పద్మశాలి, మూలనివాసి మాలజీ, కర్క లోహిత్ రాజ్, కర్క కార్తీక్ రాజ్ ఉన్నారు.



# చెన్నూర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

అనంతరం మండలంలోని 37 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నాం. ఇప్పటికే ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందుతున్నాయి" అని పేర్కొన్నారు.

**అభివృద్ధి చేయకే ఓడించారు.**

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తీరుపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేసింది. నిధులు ఉన్నాయని చెప్పుకుంటున్న సుమన్.. మరి గతంలో నియోజకవర్గాన్ని ఎందుకు అభివృద్ధి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యం కాబట్టే ప్రజలు ఆయనను ఇంటికి పంపారు. ఇప్పుడు కేవలం సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు" అని మండిపడ్డారు.

**యువతకు విదేశాల్లో ఉపాధి**

స్థానిక యువతకు ఉపాధి కల్పనపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. జర్మనీకి చెందిన 'టామ్ కామ్' సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నామని, అర్హులైన యువకులు జర్మనీలో ఉపాధి పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఎమ్మెల్యే కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందింప చేస్తుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** క్రీడలు శారీరక మానసిక వికాసానికి వ్యక్తుల మధ్య రాష్ట్రాలు దేశాల మధ్య కూడా అవినాభావ సంబంధాలు నెలకొల్పడానికి దోహదపడతాయని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇటీవల సనత్ నగర్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో మూసాపేట హనుమాన్ వ్యాయామశాల తరఫున పాల్గొన్న పాతపల్లి శివశంకర్ 59 కిలోల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం కూకట్ పల్లి లో గల శ్రీ హేమ దుర్గా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రమేష్ నీ మర్యాదపూర్వకంగా కలవగా శాలువాతో శంకర్ ను సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మరిన్ని మెడల్స్ సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, శ్రీనివాస్, రామారావు, అక్బర్, నరేందర్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.






## అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్ నిబంధనలను అతిక్రమించి, అక్రమ కట్టడాలు చేపడితే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి హెచ్చరించారు. అల్మాస్ గూడ - గుర్రం గూడ ప్రధాన రహదారిలో, టెలికామ్ కాలనీ మరియు న్యూ తిరుమల నగర్ మధ్య ఉన్న 100 ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణ స్థలాన్ని ఆక్రమించి చేస్తున్న నిర్మాణాలపై జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నగర ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి, సుపరిపాలనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మాస్టర్ ప్లాన్ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని, గతంలో ఫిర్యాదు చేసినా, నిబంధనలను బేఖాతరు చేస్తూ మళ్లీ పనులు మొదలుపెట్టడం వెనుక ఉన్న స్వార్థపరుల ఆటలు సాగనివ్వమని, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రవర్తిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి. సదరు నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేసి, ఆ అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలి. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేలా చూడటమే మా లక్ష్యమని, అక్రమ ఆక్రమణలను అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ఈ విద్యా సంవత్సరానికి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్స్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంతింతై, వటుడింతై అన్న చందంగా ఒక్క బ్రాంచ్ నుండి వివిధ శాఖలు గా అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్న మా లార్డ్స్ విద్యా సంస్థలకు ఉపాధ్యాయులే వెన్నుముక లాంటి వారని, వారిని సత్కారించడం ఎంతో ఆనంద దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్,లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# కదం తొక్కిన ఉపాధి కూలీలు

- ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన
- విబిజ రాంజీ పథకాన్ని రద్దు చేయాలి
- ఉపాధి భద్రతకు చర్యలు చేపట్టాలని డిమాండ్
- వ్యవసాయ కార్మిక సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు కేవీ రామిరెడ్డి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు కథం తొక్కారు. తొలుత నేలకొండపల్లి సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి ప్లకార్డులతో నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టుల సహకారంతో నాటి యూపీఏ హయాంలో వ్యవసాయ కార్మికుల వలసలను నివారించాలని తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. కూలీల బతుకులకు భద్రత కల్పించిన ఉపాధి హామీ పథకాన్ని విబిజిరాంజీ పథకంగా మార్పు చేసి పని ప్రదేశంలో అనేక షరతులు విధించి చివరకు పథకాన్ని తొలగించేందుకు పూనుకుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కూలీలకు సకాలంలో బిల్లులు అందక సరిపడా పని దినాలను కల్పించకపోవడంతో పనులు లేక కూలీలు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్న ప్రదేశంలో కూలీలకు అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రభుత్వ




నూతనంగా తీసుకొచ్చిన విబిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి జాబు కార్డు మంజూరు చేసి ఏడాదికి 150 రోజులు పాటు ఉపాధి పనిని కల్పించాలని, రోజువారి కూలీ 600 రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు మంజూరి చేయాలని రెండు పూటల ఫోటో విధానాన్ని రద్దు చేయాలని ఏడాదికి ఉపాధి కూలీలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు దుగ్గి నరసింహారావు పెదపాక మల్లేశ్వరరావు రైతు సంఘం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు సిఐటియు సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు రచ్చ నరసింహారావు దుగ్గి వెంకటేశ్వర్లు భూక్య కృష్ణ పగిడికత్తుల నాగేశ్వరరావు పెద్దిరాజు నరసయ్య కే జానకి సామలేటి పద్మ ప్రమీల విజయ శ్యామలైటి ముత్తమ్మ కాలువ కోటేశ్వరరావు దేగల హరి ప్రసాద్ గిరిజాల ఉపేందర్ గాదే వెంకటేశ్వరరావు మారుతి కొండలరావు మందడపు మురళీకృష్ణ పసుపులేటి నారాయణ కంటి పుల్లయ్య మధు దేగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు బాసట

- పిండిప్రోలు లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
- ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంగళవారం తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు పిండిప్రోలులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు రైతులకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని మండలంలో రెండవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులతో మాట్లాడి పిండిప్రోలులో మొక్కజొన్న కేంద్రం ఏర్పాటు చేపించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మరియు క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి



తుంగూరు దయాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ జడల నగేష్ గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రాము మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నల్లమల్ల ప్రతాప్ జెడిఎ పుల్లయ్య ఏడిఏ సతీష్ ఏవో సీతారాం రెడ్డి తిరుమలయపాలెం మండల తహశీల్దార్ లూథర్ విల్సన్ పి ఎస్ సీ ఓ పేరం సత్యనారాయణ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ వార్డు మెంబర్ దొడ్డ గురవయ్య రాయల రాజ్ కుమార్ పుసలూరి సురేష్ జాల కిరణ్ గూగులోతు వీరన్న జక్కుల వీరన్న మేగడ సత్యం చల్ల వీరభద్రం వడ్లమూడి వెంకయ్య చావుగా నువ్వు ఉపేందర్ పులు గుజ్జు ఉపేందర్ సిద్దయ్య రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ద్వారా భూ తగాదాలకు శాశ్వత పరిష్కారం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భూతగాదాల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా నూతనకల్ మండలం పెదనెమిలలో రెవెన్యూ అధికారులు ఆధునిక సాంకేతికతతో రీ-సర్వే చేపట్టారు. సర్వేయర్లు ప్రతి రైతు భూమి సరిహద్దులను పక్కాగా నిర్ధారిస్తున్నారు. ఈ సందర్భంగా పెదనెమిల జీపీఓ కవిత మాట్లాడుతూ.. ఈ సర్వే ప్రక్రియతో సరిహద్దు వివాదాలు తొలగిపోతాయని, సర్వే అనంతరం రైతులకు ప్రత్యేక 'భూధార్' నంబర్ కేటాయిస్తామని తెలిపారు. గ్రామంలో చేపట్టిన సర్వేకు రైతులతో పాటు చుట్టు పక్కల భూమి ఉన్నటువంటి రైతులు కూడ హాజరై తమ హద్దులను చూసుకోవాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో సర్వేయర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చే నగదు బహుమతి అందుకున్న "ఆదర్శ" విద్యార్థులు



**చౌటుప్పల్, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 -26 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు మంగళవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతులు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రథమ స్థానం విద్యార్థులకు 25,000 రూపాయలు , ద్వితీయ స్థానం విద్యార్థులకు 15 వేల రూపాయలు, తృతీయ స్థానం పొందిన విద్యార్థులకు 10 వేల రూపాయల నగదుతో పాటు జ్ఞాపకాలను అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో రాణించి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి దంపతుల చేతుల మీదుగా నగదు, జ్ఞాపికలను అందుకున్నారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో జె.మాధవి 988/1000, యు వైష్ణవి 976/1000, కె నిక్షిత 972/1000. బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో సిహెచ్. హర్షిత 970/1000, కే హర్షిత 964/1000, కే హిమబిందు 962/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో పి. దీప్తి 927/1000, పి రాగ తులసి 817/1000, ఎస్ సాయి హర్షిత 793/1000 మార్కులతో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో రాణించి మంగళవారం మునుగోడులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా నగదు బహుమతులను అందుకున్నారు.అలాగే ఆదర్శ కళాశాల ప్రిన్సిపాల్ కు,అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిడిఎల్ భానూర్‌లోని సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాల కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** కార్యాలయాలు, గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు బహిరంగ ప్రదేశాలలో అగ్ని ప్రమాదాల నివారణ మరియు భద్రతపై అవగాహన కల్పించే లక్ష్యంతో, బిడిఎల్ భానుర్‌లోని సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో "జాతీయ అగ్నిమాపక సేవా వారోత్సవాలు" ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20, 2026 వరకు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. వారం పొడవునా, బిడిఎల్ భానుర్‌లోని సిఐఎస్ఎఫ్ ఫైర్ వింగ్, అగ్ని భద్రతపై అవగాహన మరియు సంసిద్ధతను పెంపొందించే లక్ష్యంతో పలు కార్యక్రమాలను నిర్వహించింది. ఈ కార్యక్రమాల ద్వారా సుమారు 2000 మంది విద్యార్థులు మరియు బోధనా సిబ్బందికి శిక్షణ ఇవ్వబడింది. భానుర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామీణ అగ్నిప్రమాదాలపై ఒక తరగతిని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల వల్ల బి డి ఎల్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది, సభ్యుల కుటుంబాలు, భానుర్ గ్రామ నివాసితులు మరియు విద్యార్థులతో సహా అనేక మంది ప్రయోజనం పొందారు. ఈ అవగాహన సదస్సులలో పారిశ్రామిక మరియు గృహ భద్రత, అగ్నిప్రమాదాలకు సాధారణ కారణాలు, మరియు వ్యక్తులు స్వయంగా పాటించగల ప్రాథమిక అగ్నిమాపక పద్ధతులు వంటి ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముగింపు వేడుకలో, ఎత్తైన భవనాల నుండి రెస్క్యూ ఆపరేషన్లను ప్రదర్శిస్తూ, అలాగే క్షిపణి అగ్నిప్రమాదం, ఎల్ పి జీ అగ్నిప్రమాదం, మరియు ట్రాన్స్‌ఫార్మర్ అగ్నిప్రమాద సంఘటనల కోసం అగ్నిమాపక పద్ధతులను చూపిస్తూ ఒక అద్భుతమైన ప్రత్యక్ష అగ్నిప్రమాద ప్రదర్శనను నిర్వహించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్'

- సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాం.
- పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే సస్పెండ్.
- ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క.

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజల సమస్యలను గ్రామాలలోనే పరిష్కరించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా నేరుగా ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మండలంలోని మల్లూరు, మంగపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.మండలానికి విచ్చేసిన మంత్రి సీతక్క మొదట మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ ఈవో వీరస్వామి,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మల్లూరు, మంగపేట గ్రామాలలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి కమలాపురం,చుంచుపల్లి, నర్సిహ సాగర్,పురేడుపల్లి, కోమటి పల్లి, కొత్తూరు మొట్లగూడెం,తదితర గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఓపిగ్గా ఆలకించి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలను నేరుగా పరిష్కరించడానికి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.మారుమూల ప్రాంతాలలో ఉండే గ్రామస్తులు కార్యాలయాలకు రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని దృష్టిలో ఉంచుకొని స్వయంగా ఆ గ్రామాలలోనే ప్రజా దర్బార్ నిర్వహించి, సమస్యలపై గ్రామ అభివృద్ధిపై చర్చించుకోవడానికి అణువుగా ఉండటానికి ప్రజలతో మమేకమై కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలన సాగిస్తామని అన్నారు.ప్రభుత్వ పథకాలలో ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని తెలిపారు.అనంతరం బోర్ నర్సాపూర్ గ్రామం వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్, బి రోడ్డు నుండి గోదావరి



ఫెర్రీ పాయింట్ వరకు రోడ్డు ఇన్ఫ్రా ఐటీడీఏ నుండి రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణాన పనులకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు.

### పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తే సస్పెండ్

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మల్లూరు,మంగపేట గ్రామాలలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ అధికారులను ఉద్దేశించి మంత్రి సీతక్క కఠిన హెచ్చరికలు జారీ చేశారు.పంచాయతీ నిధులను తప్పుడు లెక్కలతో దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రతి రూపాయి నిర్దేశిత పనులకి ఖర్చు చేయాలని వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సమస్యలు, విద్యుత్ బిల్లులు వంటి అత్యవసరాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.నిధులు దుర్వినియోగం చేస్తే సస్పెన్షన్ చర్యలు ఉంటాయని పంచాయతీ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ములుగు జిల్లా ఎస్పీ.సుధీర్ రామ్ నాథ్ కేకన్,అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్ జి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, తహశీల్దార్ తోట రవీందర్, ఎంపీడీఓ బి.బద్రు నాయక్, ఎస్సై. సూరి పోలీస్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతన రాజకీయ ప్రస్థానానికి మద్దతుగా మోటార్ సైకిల్' ర్యాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈనెల 25న మేడ్చల్ వేదికగా ప్రకటించబోతున్న నూతన రాజకీయ పార్టీకి మద్దతుగా రంగారెడ్డి జిల్లాలో రాజకీయ చైతన్యం వెల్లువెత్తింది. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా కవిత తీసుకోబోయే చారిత్రాత్మక నిర్ణయానికి సంఘీభావం తెలుపుతూ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో భారీ బహిరంగ బైక్ ర్యాలీని నిర్వహించారు. మంచిరెడ్డి విజయ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మాల్ గ్రామం నుండి సాగర్ హైవే మీదుగా నియోజకవర్గ కేంద్రం వరకు జరిగిన ఈ ప్రదర్శనలో యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ అమరుల కలలే బాటగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవిత పాత్ర చిరస్మరణీయం. నాటి పోరాట స్ఫూర్తితో, అమరుల ఆశయాలను నిజం చేస్తూ, సంపూర్ణ తెలంగాణ వికాసమే లక్ష్యంగా కవిత రాజకీయ ప్రయాణం సాగబోతోంది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేందుకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కవిత సరికొత్త రాజకీయ పంథాకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి, జిల్లా యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ సంయుక్తంగా మాట్లాడుతూ ఈనెల 25న మేడ్చల్ వేదికగా జరగబోయే చారిత్రాత్మక మహాసభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని యువకులు, మహిళలు, మేధావులు మరియు రైతాంగం వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలి. కవిత అడుగుజాడల్లో నడిచేందుకు సిద్ధమంటూ యువత చేసిన నినాదాలతో సాగర్ హైవే మారుమోగింది. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ జరిగిన ఈ ర్యాలీని కవిత అభిమానులు, తెలంగాణ జాగృతి నాయకులు, శ్రేయోభిలాషులు, ప్రజానీకం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ ర్యాలీలో కంబాలపల్లి చెన్నకిషన్ రెడ్డి, బట్టు దినేష్ రడ్డి,ఎన్ నవీన్, ప్రవీణ్ రెడ్డి రాయకంటి జగన్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంజేపీటీ లో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

- నిజమైన సభను తలపించిన తూప్రాన్ పేట ఎంజేపీటీ విద్యార్థుల మాక్ అసెంబ్లీ....
- సభాపతిగా ఆకట్టుకున్న విద్యార్థి వై.విష్ణువర్ధన్
- మంత్రులుగా సమాధానం ఇవ్వడంలో అదరగొట్టిన బాలలు...
- పాఠశాల వసతులను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి కే. మల్లయ్య
- ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బి.శిరీష రెడ్డి





**చౌటుప్పల్, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య ప్రణాళికలో భాగంగా చౌటుప్పల్ మండలం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ బి.శిరీష రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్ అసెంబ్లీ, క్విజ్ ,చిత్రకళ,పాటల పోటీ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా అమీర్పేట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ అధికారి కే.మల్లయ్య పాల్గొని విద్యార్థుల కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో నిర్వహించిన" మాక్ అసెంబ్లీ " విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, మంత్రులుగా, స్పీకర్ గా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలపై చర్చలు,ప్రసంగలతో అదరగొట్టారు. సభాపతి, ముఖ్యమంత్రి, ప్రతిపక్షనేత పాత్రలను పోషించిన విద్యార్థులు సభా గౌరవాన్ని కాపాడుతూ వాదోపవాదాలు నిర్వహించారు. ప్రశ్నోత్తరాలు, శూన్య గంట, సంక్షేమ బిల్లుల ప్రవేశపెట్టడం, ప్రజా సమస్యలను లేవనెత్తడం వంటి అంశాలను విద్యార్థులు సమర్థవంతంగా ప్రదర్శించారు. శూన్య గంటలో ప్రజా సమస్యలను ఎలా వెలుగులోకి తీసుకురావచ్చో విద్యార్థులు "మాక్ అసెంబ్లీ" కార్యక్రమం ద్వారా స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులకు తాము ఏ మాత్రం తీసిపోమంటూ మాక్ అసెంబ్లీని ఔరా అనిపించేలా నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం,పాటలు పోటీలు వంటి కార్యక్రమాలను నిర్వహించారు.విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను చూసి ప్రత్యేక అధికారి కే.మల్లయ్య విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాలలోని మంచినీటి వసతి, తరగతి గదులు, వంటగది, స్టోర్ రూమ్, పరిసరాల పరిశుభ్రత వంటి వాటిని ప్రతి అధికారి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేస్తూ తగిన సలహాలను, సూచనలను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శిరీష రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వలన రాజ్యాంగంపై, ప్రజా ప్రతినిధులపై గౌరవం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులను "మాక్ అసెంబ్లీ " కార్యక్రమంలో రాణించేలా తీర్చిదిద్దిన సోషల్ అధ్యాపకులు ఇలియాస్, బాలరాజు,యం.మహేష్, ఉమారాణి, రాజు లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి కే మల్లయ్య, ప్రిన్సిపాల్ బి.శిరీష రెడ్డి,ఏటీపీ షబానా బేగం, ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వడ్లను కొనుగోలు చేయాలి సిపిఎం డిమాండ్



**భువనగిరి, ఏప్రిల్ 21(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి వడ్లను కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం డిమాండ్ చేశారు. భువనగిరి మండల పరిధిలో అనాజిపురం గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పోసిన ధాన్యపు రాశులను పరిశీలించారు.ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని మార్కెట్లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా రైతులు ధాన్యాన్ని కోసి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించారని నిల్వ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వడ్లను కొనుగోలు చేయాలనీ వ్యవసాయ అధికారి సెలక్షన్ చేసిన వెంటనే రైస్ మిల్లు యజమానులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి చూసాక కూడా రైస్ మిల్లు యజమానులు గతంలో తేమ మరియు తాలు వంకతో బస్తాకి కిలో నుండి రెండు కిలోల వరకు వడ్లను తీసివేస్తున్నారని రైస్ మిల్లుల దోపిడీని అధికారులు అరికట్టాలని వారు అధికారులను కోరారు. అకాల వర్షాలు వచ్చి రైతులకు ఇబ్బందులకు గురి చేయకముందే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలు చేయడం వల్ల రైతులకు ఎలాంటి నష్టం జరగదని, ఐకేపీ కేంద్రాల్లో రైతులకు కూలీలకు కనీస వసతులు లేవని ఆయన విమర్శించారు. ఐకేపీ కేంద్రాల్లో వెంటనే మంచి నీళ్లను ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా కొన్ని సంవత్సరాలుగా రైతులకు రావలసిన హమాలీ, సుత్తిలి డబ్బులను విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కాలయాపన చేయకుండా ప్రభుత్వ మార్కెట్లను ప్రారంభించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూనుగుంట్ల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్, శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశం నాయకులు ఎదునూరి వెంకటేశం, కదారికృష్ణ, బొల్లేపల్లి స్వామి, గంగనబోయిన బాలనర్సింహ, పిట్టల వెంకటేశం, బొల్లేపల్లి పరమేష్,రైతులు బోయపల్లి ప్రవీణ్ రెడ్డి, ముంత లింగస్వామి, రాయపురం రాములు, కదారి ఇందిరా, కృష్ణవేణి, బాలమణి, వెన్నెల సరిత లు పాల్గొన్నారు..

## చింతకుంటవాడ అంగన్వాడీలో ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్, పోషణ్ పక్వాడ వేడుకలు...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** అర్బన్ సెక్టార్-2 పరిధిలోని చింతకుంటవాడలో కౌన్సిలర్ పద్మ రాజేందర్, సీడీపీవో మమత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ప్రాథమిక పాఠశాలకు వెళ్లేందుకు సిద్ధమైన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. సీడీపీఓ మమత మాట్లాడుతూ.. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు సమతుల్య ఆహారం, పోషకాలు ఎంతో అవసరమని వివరించారు.పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించి పోషకాహార లోపాలను గుర్తించడంతో పాటు, వాటి నివారణపై తల్లులకు అవగాహన కల్పించారు.పూర్వ ప్రాథమిక విద్యలో ఆటల ప్రాముఖ్యతను తెలుపుతూ, వ్యర్థాలతో పిల్లలకు ఆటవస్తువులు తయారుచేసి ఇవ్వాలని సూచించారు.అనంతరం పిల్లలకు కలర్ పెన్సిల్స్ పంపిణీ చేసి, కార్యక్రమానికి హాజరైన వారితో పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇంద్రజ, చిన్నారులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాల 14 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత

- పేద కుటుంబాలకు 'కళ్యాణ లక్ష్మీ' పథకం ఒక వరం
- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వెల్లడి



**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్' పథకం ఎంతోమందికి ఆర్థిక భరోసాను కల్పిస్తోందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేములపల్లి మండలము పరిధిలోని గ్రామలైన ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాలకు చెందిన అర్హులైన 14 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.14 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు పెద్దఎత్తున ఉపశమనం లభిస్తోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ హేమలత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆమనగల్లు లక్ష్మీదేవి గూడెం సర్పంచ్ లు పిల్లల సందీప్, ఎలికట్టి భరత్ మాట్లాడుతూ, గ్రామంలోని అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు పత్తిపాటి స్వరాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ మెరుగు షాలెం రాజ్, వార్డు సభ్యులు పెరమళ్ళ నగేష్, వల్లంపట్ల వెంకటయ్య, మాతంగి సైదులు, సతీష్, లకుడు ,సందీప్, కాంగ్రెస్ పార్టీ నియర్ నాయకులు కాంత రెడ్డి పుట్టల కృపయ, రావు ఎల్లారెడ్డి, సంధినేని శ్రీనివాస్ రావు, గంట నరసయ్య, కొడదల శంకర్, మెరుగు అరుణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడీ విద్యే బలమైన పునాది

- సర్పంచ్ లింగరాజు యాదవ్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని ఎర్రపహాడ్ అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ అభియాన్ లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు రంగురంగుల దుస్తుల్లో పాటలు, నృత్యాలతో తమ ప్రతిభను చాటి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాదుదల లింగరాజు పాల్గొని మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్కు అంగన్వాడీ విద్యే బలమైన పునాది అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి పూర్వ ప్రాథమిక విద్యను పూర్తిచేసేలా చూడాలని కోరారు. ఈనాటి కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సూర్య కళ టీచర్లు మంజుల ఉపేంద్ర అనిత ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేదింటి విద్యార్థులకు చేయూతనందిస్తా బడిని గుడితో సమానంగా చూస్తా

- 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,151 మంది విద్యార్థులకు 2450000 పారితోషకం అందజేత.
- విద్యార్థులు భవిష్యత్తులో పది మందికి సహాయం చేసే దిశగా ఎదగాలి...
- ప్రభుత్వ బడులలో చదువుకుంటున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిందే...
- ప్రభుత్వం విద్య, వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుంది....
- ప్రభుత్వ కళాశాల,పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు...
- కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటుంది......
- కె.ఎస్.ఎఫ్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** తాను బడిని గుడితో సమానంగా చూస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పేద విద్యార్థుల చదువుకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025-2026 ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం, తృతీయ స్థానం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 25000, 15000, 10000 నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందజేశారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణులైన 151 మంది విద్యార్థిని విద్యార్థులను సన్మానించి 24,50000 రూపాయల చెక్కులతో పాటు జ్ఞాపికలను అందజేశారు. పేదింటి విద్యార్థులకు చేయూతనిస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 2024-2025 విద్య సంవత్సరంలో 10 వ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా 15000,10000, 7500 రూపాయల నగదు బహుమతిని 62 ప్రభుత్వ పాఠశాలలోని 189 విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది మరో అడుగు ముందుకేసి



ఇంటర్లో ఉత్తీర్ణత సాధించిన వాళ్లకు నగదు బహుమతిని అందించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న ఈ సహాయానికి పేద తల్లిదండ్రుల్లో తమ పిల్లల్ని బాగా చదివించాలని ధైర్యం పెరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో,ప్రభుత్వ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల్లో పోటీ తత్వం పెరిగి మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులు చేస్తున్న ఈ సహాయానికి విద్యార్థిని విద్యార్థులు ఎంతో స్ఫూర్తి పొంది భవిష్యత్తులో తాము కూడా ఎదిగి పదిమందికి సహాయం చేసే విధంగా తయారవుతామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి విద్యార్థులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ లక్ష్మీ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చెప్పిన మాటలకు మేము కూడా స్ఫూర్తి పొందుతున్నామని, ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని, ప్రతి విద్యార్థిని విద్యార్థి భవిష్యత్తులో పదిమందికి సాయం చేసే విధంగా తయారవ్వాలని ఆమె ఆకాంక్షించారు..2018 లో గడపగడప తిరిగి ఎంతో మంది సమస్యలు తెలుసుకున్నామని పది సంవత్సరాలుగా రాజగోపాల్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సహాయ సహకారాలు అందిస్తున్నారని, మునుగోడు నియోజకవర్గం నాయకులందరూ మీ ప్రాంతంలో ఉన్న సమస్యలను నా దృష్టికి తీసుకూరావాలని కోరారు. మా ఫౌండేషన్ భవిష్యత్తులో కూడా ఇటువంటి సహాయ సహకారాలు అందిస్తుందని భగవంతుడు ప్రతి ఒక్కరికి ఎంతో కొంత ఇస్తుంటాడు తమకున్న దాంట్లో తోచినంత ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.



**మానవసేవే మాధవసేవ... నేను బడిని గుడితో సమానంగా చూస్తా : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

మానవసేవే మాధవ సేవ అని, తాను బడిని గుడితో సమానంగా చూస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇంటర్, పదవ తరగతి విద్యలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాల్లో రాణించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతి అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందన్నారు. తన కంటే ఎక్కువగా సమాజం కోసం కోమటిరెడ్డి లక్ష్మీ పరితపిస్తుందని అన్నారు. కరోనా కాలంలో పేద ప్రజలకు ఐదు కోట్ల రూపాయల విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీలో ఆమె కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులను మనం ప్రోత్సహించాల్సిందేనని వాళ్ళ తల్లిదండ్రులకు అండగా ఉండాల్సిందేనని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం మరింత సహాయం చేయాల్సిందేనని చేస్తానని అన్నారు .తాను బడిని గుడితో సమానంగా చూసే వ్యక్తినని, మానవసేవే మాధవ సేవ గా భావించి సమాజ మార్పు కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. మునుగోడులో లక్షల మంది రాజగోపాల్ రెడ్డి లు తయారవ్వాలని రాజగోపాల్ రెడ్డి ఒక్కడే అనుకుంటే కాదని, ప్రతి ఒక్కరూ మీ గ్రామాలలో మీకు చేతనేంత సహాయం చేయాలని కోరారు. విద్య,వైద్యం సమాజంలో రెండు కండ్ల లాంటివి అని ప్రతి ఒక్కరూ గురుతర బాధ్యతగా ఆ విషయాల కోసం ప్రతి ఒక్కరికి సహాయం చేయాలన్నారు. పేద తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తూ అవసరమైతే బంగారం అమ్మి కూడా చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య విషయంలో సమూల మార్పులు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులను చరవాణిలకు దూరంగా ఉంచాలని, డ్రగ్స్,గంజాయి, ఆన్లైన్ గేమ్స్,బెట్టింగ్స్ కు ఆకర్షితులు కాకుండా అనునిత్యం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు మార్గం వైపు వెళ్లకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని అన్నారు. మనకోసం మనం బ్రతకడంలో గొప్పేం లేదని మనకోసం మనం బ్రతుకుతూ మన చుట్టూ ఉన్న వారి కోసం బ్రతకడమే గొప్పతనం అని ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న వారి కోసం ఎంతో కొంత సహాయపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కళాశాలల,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.



## మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వరమే పరిహారం అందించాలి

- నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు పోరాట కమిటీ నాయకులు దీవెల వీరయ్య, సీతారామ రెడ్డి
- బాధిత రైతులు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా, అదనపు కలెక్టర్ కి వినతి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** మధిర లో మార్చి 21న సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద లో నష్ట పోయిన బాధిత రైతులకు సత్వరమే వంద శాతం పరిహారం ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతులు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య, కో కన్వీనర్ గువ్వల సీతారామ రెడ్డి డిమాండ్ చేశారు, సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులు మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు, అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య కో కన్వీనర్ గువ్వల సీతారామ రెడ్డి మాట్లాడుతూ రైతులు గత వ్యవసాయ సీజన్లో మిర్చి ధర తక్కువ ఉండటంతో ధర పెరుగుతుందని ఆశతో కోల్డ్ స్టోరేజీలో మిర్చి నిల్వ పెట్టారని అగ్ని ప్రమాదం మూలంగా రైతులు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు 100% ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సహాయవ అందించాలని డిమాండ్ చేశారు తక్షణం రైతు అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి రైతులు మాదుకోవాలని విజ్ఞప్తి చేశారు గత సీజన్లో 11 వేల రూపాయల ధర ఉండటంతో రైతులు పెట్టిన పెట్టుబడి తిరుగు రాదని అప్పులు తెచ్చుకుని కుటుంబాలు పోషించుకున్న పరిస్థితి ఉందని మార్చి 20 న 19500 ధర క్వింటాలకు పలకటంతో మిర్చి అమ్ముకొని అప్పులు తీర్చుకుందాం అని ఆశతో కోల్డ్ స్టోరేజ్ కి వెళ్ళిన రైతులకు అగ్ని ప్రమాదంలో తమ కళ్ళ ఎదుటే మిర్చి పంట కాలి బూడిదైపోయి ఆశలు ఆవిరి అయిపోయిన దుస్థితి ఎదురైందని రైతులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబ అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 100% పరిహారం ఇప్పించేందుకు జిల్లా అధికార యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా బాధిత రైతులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యం... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంతో పఠన సామర్థ్యంలో గణనీయమైన పురోగతి**

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టితో ప్రత్యేక పాఠ్యసామగ్రి**



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రతి విద్యార్థి స్వతంత్రంగా చదవగలిగే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం ఎస్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ విజయోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జిల్లాలో విజయవంతంగా అమలు చేసిన ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం వల్ల విద్యార్థుల పఠన సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు స్వతంత్ర సంస్థ నిర్వహించిన తనిఖీల్లో వెల్లడైందని తెలిపారు. ఈ పురోగతిపై వారు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలంటే పఠన సామర్థ్యం అత్యంత కీలకమని భావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలతో ప్రత్యక్షంగా సంభాషిస్తూ నిర్వహించామని, వారానికి ఒకసారి అంచనాలు నిర్వహిస్తూ, ఫలితాల ఆధారంగా వ్యూహాలను మారుస్తూ ముందుకు తీసుకెళ్లామని అన్నారు. విద్యార్థుల స్థాయిని బట్టి ప్రత్యేక పాఠ్య సామగ్రిని రూపొందించామని, ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి వారికి వేర్వేరు విధానాలు అమలు చేశామని తెలిపారు. ఏఐ సాంకేతికతతో ప్రత్యేక యాప్‌ను అభివృద్ధి చేసి ఉపాధ్యాయులపై అంచనాల భారం లేకుండా సులభంగా విద్యార్థుల ప్రగతిని అంచనా వేయగలిగే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆనంద దాయకంగా రూపొందించడంతో పిల్లలు ఆసక్తిగా పాల్గొన్నారని పేర్కొన్నారు. డిసెంబర్ నెల నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులకు, వెనుకబడిన విద్యార్థులకు వేర్వేరు పాఠ్య సామగ్రిని అందించామని, రోజూ పాఠశాల సమయాల్లోనే సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి రోజు ఉపాధ్యాయుల, విద్యార్థుల కార్యకలాపాలు, కథల పఠనం వంటి అంశాలతో సమగ్ర ప్రణాళికను అమలు చేశామని వివరించారు. అక్షరాలు, పదాలు, వాక్యాలు అనే మూడు స్థాయిలలో విద్యార్థుల పఠన సామర్థ్యాల అంచనా నిర్వహించామని తెలిపారు. అక్టోబర్‌లో కార్యక్రమం ప్రారంభించినప్పుడు సుమారు 55 శాతం విద్యార్థులు అక్షర స్థాయిలో, 34 శాతం పదాల స్థాయిలో, 11 శాతం వాక్య స్థాయిలో ఉన్నారని చెప్పారు. 21 వారాల కృషి ఫలితంగా ప్రస్తుతం 29 వేల మంది విద్యార్థుల్లో 85 శాతం మంది వాక్యాలు చదవ గలుగుతున్నారని, మొత్తం 21,309 మంది విద్యార్థులు వాక్య పఠనంలో నైపుణ్యం సాధించారని తెలిపారు. పిల్లలు సహజంగానే ఆసక్తి కలిగినవారని, వారికి పఠనంపై నమ్మకం పెరిగితే వారు మరింత జ్ఞానం స్వయంగా సంపాదించ గలరని అన్నారు. జిల్లాలోని పలు శాఖల అధికారులు కూడా పాఠశాలలను సందర్శించి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ, వెనుకబడిన మండలాలు, క్లస్టర్లలో మెరుగుదలకు సహకరించారని తెలిపారు. ఎన్నికలు, దసరా సెలవులు వంటి అనేక అంతరాయాలు వచ్చినప్పటికీ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించామని, అందువల్లే మంచి ఫలితాలు సాధించగలిగామని అన్నారు. ప్రతి బుధవారం అంచనా ఫలితాలను విశ్లేషిస్తూ, నిరంతర కృషితో 11 శాతం నుంచి 85 శాతం వరకు సాధించిన ఈ ప్రయాణం ఒక్క రోజులో సాధ్యంకాలేదని, ప్రతి వారం మెరుగుదల సాధించామని తెలిపారు. ఈ విజయానికి ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ గర్వించాల్సిన అవసరం ఉందన్నారు. తాను యూపిఎస్సి సన్నద్ధతలో ఉన్న సమయంలో అజర్ నివేదికల్లో 5వ తరగతి విద్యార్థుల్లో 55 శాతం మంది 2వ తరగతి పుస్తకాలు కూడా చదవలేరని పేర్కొనబడిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఖమ్మం జిల్లాలో ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని అన్నారు. ఫిబ్రవరి 2026లో రాజజు=్ర బృందం విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని అంచనా వేసిందని తెలిపారు. ఇదే సమయంలో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ డేటా కూడా ఇదే స్థాయిలో ఉందని, డేటాలో ఎలాంటి వ్యత్యాసం లేకపోవడం ఈ కార్యక్రమం సమర్థతను నిరూపిస్తుందని తెలిపారు. మంచి పఠన నైపుణ్యాలు ఉండటం వల్ల విద్యార్థులు ఇతర విషయాలను సులభంగా అర్థం చేసుకుని విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించు కుంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో పద పఠనం సగటు 29 శాతం కాగా ఖమ్మం జిల్లాలో 53 శాతం ఉందని, వాక్య పఠనం రాష్ట్రంలో 32 శాతం కాగా ఖమ్మంలో 52 శాతం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం గణితం వంటి ఇతర విషయాలలో కూడా విద్యార్థుల ప్రతిభను పెంపొందించడంలో సహాయపడుతోందని అన్నారు. ఇప్పటికే విద్యార్థులకు ఒక గొప్ప నైపుణ్యాన్ని అందించామని, రాబోయే విద్యా సంవత్సరంలో 100 శాతం విద్యార్థులు వాక్యాలు చదవగలిగే లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు. తదుపరి దశలో విద్యార్థుల పఠన వేగాన్ని పెంపొందించడం, అర్థ గ్రహణ నైపుణ్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. నిమిషానికి 30, 40, 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను నిర్దేశించి పని చేయాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేసి ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఈ రోజు సివిల్ సర్వీసెస్ డే కావడం ఇదే రోజు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విజయోత్సవాన్ని జరుపుకోవడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు, సిబ్బంది జిల్లా యంత్రాంగం అందరూ ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. గత ఆరు నెలల్లో 75 శాతం మేర పఠన సామర్థ్యంలో వృద్ధి సాధించడం విశేషమని పేర్కొన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం విద్యార్థుల పాఠన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేసి ప్రతి విద్యార్థికి ఉపయోగపడేలా చేయాలని సూచించారు. అనంతరం ఈసిఆర్ అమలులో ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ లు మెమోంటోలు అందజేసి విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైనీ విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ సీఎంఓ ప్రవీణ్ మండల విద్యా శాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు సంబంధిత అధికారులు సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**ట్రినిటీ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు...**

**సీఐ జి.మన్మథ కుమార్, మండల విద్యాధికారి ఈ గురువారావు**

**చైర్మన్ కె.వి.బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల**

**చౌటుప్పల్,ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులకు విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,చదువులో రాణిస్తేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని చౌటుప్పల్ సిఐ జి మన్మథ కుమార్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలో వివిఆర్ ఫంక్షన్ హాల్ లో ట్రినిటీ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ సిఐ జి మన్మథ కుమార్,మండల విద్యాధికారి గురువారావు, ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్య ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల మనోవికాసం అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఆడుతూ పాడుతూ ఇష్టపడి చదవాలని కోరారు. అలాగే ట్రినిటీ హైస్కూల్ యజమాన్యం కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తూ, విద్యార్థులకు సమాజంలో ఎలా ఉండాలో సూచనలు చేస్తూ విద్యార్థి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి గురువా రావు మాట్లాడుతూ... గ్రాడ్యుయేషన్ డే అనేది ఇంతకుముందు యూనివర్సిటీలో ఉండే సాంప్రదాయమనీ, కాలక్రమమైన ఇప్పుడు ఇలాంటి కార్యక్రమాలను పాఠశాల స్థాయిలలో కూడా జరపడం ఎంతో అభినందనీయమని అన్నారు. గ్రాడ్యుయేషన్ డే జరపడం చిన్నపిల్లల చదువు మీద మరింత శ్రద్ధ పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి కలిగిస్తుందని తెలిపారు. చిన్నపిల్లలకు ఒకప్పుడు తల్లిదండ్రులు అన్నం తినిపించేటప్పుడు చందమామను చూపించేది కానీ నేడు సెల్ ఫోను చూపించి అన్నం తినిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫోన్ లేకుండా రోజు గడవడం లేదన్నది వాస్తవం అయిన, తల్లిదండ్రులు పిల్లలకు సెల్ ఫోను వాడకం తగ్గించాలన్నారు. పిల్లలు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత తల్లిదండ్రులు పిల్లలతో రోజు ఒక గంట సేపు వారితో గడిపితే పిల్లల్లో మార్పు వస్తుందన్నారు. తల్లిదండ్రులు ఇలా చేయడం వలన పిల్లలకు చదువు పట్ల మరింత ఆసక్తి పెరిగి ఉన్నత చదువులు చదవడానికి ఆసక్తి చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ మండల కన్వీనర్ వెన్ రెడ్డి సంధ్య రాజు,ఏడవ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, ట్రినిటీ హై స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు, ప్రిన్సిపాల్ కం డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల, చింతల కరుణ,పబ్బు వంశీ,బడుగు శ్రీరాములు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దోతిగూడెం,అంత్తమ్మగూడెం గ్రామాలలోని కెమికల్ పరిశ్రమలను ఎత్తివేయాలి

**- సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**చౌటుప్పల్,ఏప్రిల్ 21, క్రైమ్ మిర్రర్ :** దోతిగూడెం,అంతమ్మగూడెం గ్రామాలలోని ప్రజల ప్రాణాలను బలిగొంటున్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తొలగించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. మంగళవారం పోచంపల్లి మండలం పరిధిలోని దోతిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రసాయన పరిశ్రమలు తొలగించాలని నిరసన దీక్ష నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ... కెమికల్ పరిశ్రమల వ్యర్థాలు భూమిలోకి చేరి నీళ్లలో కలిసి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కలుషితం వల్ల తాగు నీటి సమస్యతో పాటు ప్రజలు ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిశ్రమల కాలుష్యం వల్ల ప్రజలకు క్యాన్సర్ మరియు చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు ఇతర తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. మరోపక్క వ్యవసాయం కూడా దెబ్బతిని పంట నష్టం జరుగుతుందని అన్నారు. దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాలలో 200 ఎకరాలకు పైగా రైతులు ప్రతీ పంటకు పంట నష్టపోతున్నారని అన్నారు. ఈ కెమికల్ పరిశ్రమల వల్ల పాడి రైతులు, కూరగాయల రైతులు, పండ్ల తోటల రైతుల తోపాటు గీత కార్మికులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిశ్రమల వల్ల నిత్యము ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తమ జీవనోపాధి, జీవితాలనే కోల్పో వస్తుందని ఆందోళన చెందుతున్నారని నర్సింహ తెలిపారు. పరిశ్రమల యజమానులు పరిశ్రమలలో నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చిన రీతిగా వాయు కాలుష్యాన్ని, జల కాలుష్యాన్ని చేస్తున్నారని దీనిని నియంత్రించవలసిన తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. తక్షణం ఈ రెండు గ్రామాల్లో ఉన్న 11 రసాయన పరిశ్రమలను ఎత్తివేయాలని లేకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మాజీ మండల కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి, ప్రసాదం విష్ణు, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి ముద్దం సత్తయ్య, సీపీఎం నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, పగిళ్ళ వేణుగోపాల్ రెడ్డి, యాస మల్లారెడ్డి, పగిళ్ల పాండురెడ్డి, చుక్క రజినీకాంత్ పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో కబ్జాదారులపై హైడ్రా కొరడా

- పార్కింగ్ మాఫియా చెర నుంచి కోనేరుకు విముక్తి
- హర్షం వ్యక్తం చేసిన పూజారి నరహరి, స్థానిక భక్తులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్):** అనేక దేవాలయాలకు నిలయమైన జగద్గిరిగుట్టలోని చారిత్రక కోనేరుకు (గుండం) ఎట్టకేలకు కొత్త కళ సంతరించుకుంది. కోనేరు ఆక్రమణలకు గురవుతోందని, దానిని కాపాడాలంటూ అక్కడి గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వేడుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ వీడియోపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కోనేరు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కోనేరులోని ఆక్రమణలతో పాటు పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించారు. దాదాపు 26 ట్రక్కుల నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని అక్కడి నుంచి తరలించి కోనేరుకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారు. సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ కోనేరును కొందరు మట్టితో నింపి పార్కింగ్ కోసం వినియోగించుకుంటున్న క్రమంలో, కబ్జాదారుల ఆక్రమణలకు హైడ్రా చెక్ పెట్టి పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరహరి మాట్లాడుతూ తన 22 ఏళ్ల పోరాటం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. కోనేరును చూడకుండానే తన జీవితం అంతమవుతుందేమోనని ఆందోళన చెందానని, కానీ ఇప్పుడు హైడ్రా రూపంలో సాక్షాత్తూ ఆ భగవంతుడే వచ్చి కోనేరును పరిరక్షించాడని కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్, జగద్గిరిగుట్ట గోవిందరాజుల స్వామి, పోచమ్మ, శ్రీ వాసవి కనకపరమేశ్వరి, శ్రీ నల్ల పోచమ్మ, శివాలయం, పరశు రామాలయం, అయ్యప్పస్వామి వంటి అనేక దేవాలయాలు కొలువైన జగద్గిరిగుట్ట నగర ప్రజలందరికీ సుపరిచితమేనని, ఇలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయ భూములను, కోనేరును కాపాడటం ఎంతో శుభపరిణామం అని అన్నారు. వర్షాలు పడినప్పుడు గుట్టపై నుంచి వచ్చే నీరు ఈ కోనేరులో చేరుతుందని, అవసరమైతే బోర్లు వేసి అయినా నీటితో కోనేరును నింపుతామని ఆయన స్పష్టం చేశారు. కబ్జాలను తొలగించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రా అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యానికి ప్రత్యేక పూజలు గోపాల్ నగర్‌లో భక్తి వాతావరణం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుతూ కూకట్‌పల్లి గోపాల్ నగర్‌లో భక్తి భావం ఉట్టిపడింది. ఇటీవల జరిగిన శస్త్రచికిత్స అనంతరం ఆయన శీఘ్ర కోలిక కోసం పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ సభ్యులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం గోకుల్ ఫ్లాట్స్‌లోని శ్రీ అభయ వీరాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, ఆకు పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజలకు ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గోత్ర నామంతో పూజలు నిర్వహించి, అనంతరం 108 టెంకాయలు కొట్టి ఆయన త్వరగా కోలుకోవాలని భక్తితో ప్రార్థనలు చేశారు. ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, "పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి" అనే నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ సభ్యులు, జనసేన నాయకులు, కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా నాయకుడి ఆరోగ్యం కోసం అభిమానులు చేసిన ఈ భక్తి కార్యక్రమం స్థానికంగా విశేషంగా ఆకట్టుకుంది.



# స్తంభంపల్లి బాలుర గురుకులంలో ఉత్సాహంగా 'ప్రజాపాలన' పోటీలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) :** వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలోని ఎంజేపీటీ బీసీ డబ్ల్యూఆర్ఎస్ (మహాత్మా జ్యోతిబాపూలే) బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటలు, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించగా.. వారు చురుగ్గా పాల్గొని తమ అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ హరిత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు, వారి ప్రతిభను సానబెట్టేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాఠశాలలో ఇటువంటి విద్యాపరమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విజేతలకు ఆమె బహుమతులు ప్రదానం చేసి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ రహీం, డీడబ్ల్యూ దివ్య, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని జీహెచ్ఎంసి అధికారులు తొలగించారు

**అర్థాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణం**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కలిసి నియోజకవర్గంలోని ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్న నిరుపేదలను జీహెచ్ఎంసి వారు తొలగించడంతో వారు రోడ్డున పడ్డారు. ఈ విషయాన్ని కమిషనర్ కి తెలియజేస్తూ ఎంతో కాలంగా వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పూలు పళ్ళు వంటివి అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అటువంటివారిని అర్థాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణమని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి తిరిగి వారికి వ్యాపారాలు చేసుకునేటట్లు అధికారులకు సూచనలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, శ్యామల రాజు తదితరులు పాల్గొన్నారు.






## ర్యాంకుల్లో శ్రీ వాగ్దేవి కళాశాల విద్యార్థుల ప్రభంజనం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ ఎక్స్ రోడ్ లో ఉన్న శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు ఏవైనా ఫలితాలలో మాత్రం టాప్ ప్లేస్ లో నిలుస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలోనే కాకుండా జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కూడా ర్యాంకుల వర్షం కురిపించారు. దినేష్ 793 ర్యాంక్, కిషోర్ 1612 ర్యాంక్, శ్రీరామ్ 3916 ర్యాంక్, కృష్ణ 5572 ఆల్ ఇండియా ర్యాంక్ లు సాధించి బాలాపూర్ పట్టణ పరిసర ప్రాంతాలలో తిరుగులేని కాలేజీ శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజీ గా మరోసారి నిరూపించారు. అంతే కాకుండా 90% పైన 16 మంది విద్యార్థులు మరియు 32 మంది విద్యార్థులు అడ్వాన్స్ ఎగ్జామ్ కి క్వాలిఫై అయి సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కళాశాల చైర్మన్ సిద్దాలా బీరప్ప, వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు రవి కుమార్, తిప్పర్తి నరసింహా రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగింది.

## పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాన్ని సాధించిన శివశంకర్ ని అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కి చెందిన పాతపల్లి శివశంకర్ తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్ లో హనుమాన్ వ్యాయామ శాల నుండి పోటీకి దిగి 59 కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా పాతపల్లి శివశంకర్ ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.కృష్ణ, ప్రభాకర్, కే.రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం

**మునుగోడు, ఏప్రిల్ 21(క్రైమ్ మిర్రర్):** మలిదశ తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని చౌటుప్పల్ మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. నేడు మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉద్యమకారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో అన్నిటినీ వదులుకొని ఉద్యమమే జీవితంగా అన్నట్లుగా ఉద్యమకారులం నిలబడి తెలంగాణ కోసం కొట్లాడామని వారిని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని కోరారు. ఉద్యమ సమయంలో అనేకమంది కేసులపాలై జైలు జీవితం అనుభవించి, సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి ఆర్థికంగా, ఆరోగ్యపరంగా పూర్తిగా నష్టపోయామని ప్రభుత్వం ఇప్పటికైన ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు.

**వినతిపత్రం లో కోరిన డిమాండ్స్:-**

ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఇల్లును నిర్మించి ఇవ్వాలి. ఉద్యమకారులకు పింఛన్లు మంజూరు చేయాలి.



ఉద్యమకారులకు హెల్త్ కార్డులు, బస్ పాసులు ఇవ్వాలి. మిగిలిపోయిన అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలి. అధికార పార్టీలో ఉన్న ఉద్యమకారులకు నామినేట్ పదవులు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో కట్టెల లింగస్వామి, పెద్దగోని రమేష్, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, బోరం ప్రకాశ్ రెడ్డి, ఎస్.కె మున్న, గుంటోజు ఆంజనేయచారి, ఎండి ఇబ్రహీం, సంగిశెట్టి జనార్ధన్, రిక్కల ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైన విరిగిపడ్డ చెట్టు కొమ్మలను వెంటనే తొలగించాలి

**మున్సిపల్ అధికారులను కోరిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** ఇటీవల ఈదురుగాలతో కూడిన భారీ వర్షానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో భారీగా చెట్లు విరిగిపడ్డాయని వెంటనే వాటిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఇటీవల కురిసిన గాలి, వాన, వర్షానికి చెట్టుకొమ్మలు విరిగి రోడ్డు అడ్డంగా పడిపోయాయని, వాహనదారులు వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కమిటీ సభ్యులు వి శ్రీనివాసరావు వాటిని తొలగించి పక్కకు కుప్పలుగా వెయడం జరిగిందని అన్నారు. కావున మున్సిపల్ అధికారులు సిబ్బంది త్వరలోనే చెట్టుకొమ్మలు తొలగించవలసిందిగా కమిటీ సభ్యులు, కాలనీవాసులు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి కోరారు.



## చిన్న వయసులోనే దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయడం అభినందనీయం

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (క్రైమ్ మిర్రర్) :** దళిత రత్న అవార్డు స్వీకరించిన అంబేద్కర్ నగర్ అధ్యక్షులు కర్క నిఖిల్ ను మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కర్క నిఖిల్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ చిన్న వయసులోనే దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, దళితుల్లో చైతన్యం తీసుకురావడం



కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెర్యండల టింకు, జెల్ల సాయి, బొమ్మర్ది సతీష్, బొమ్మర్ది లడ్డు, బొమ్మర్ది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ క్లస్టర్ వన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి పరమపదించిన విషయం తెలిసి, వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మరణించిన రామకృష్ణారెడ్డి తల్లిదండ్రులు, సతీమణి మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.